మేరిగకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -చిల్లకూరు: యంయల్సి మేరిగ మురళీధర్ నివాసానికి వెళ్లి మంగళవారం పెన్వర్ రొయ్యల పరిశ్రమ ముఖ్యనిర్వాహకులు గంటా మధుక్రిష్ణ పుష్పగుచ్ఛాలు మరియు మిత్రులు కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఆడిటర్ కట్టా రామచంద్రారెడ్డి, ఓడూరు బాలకృష్ణ రెడ్డి లతో కలసి మురళీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా మంగళవారం శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విష్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. తరువాత విశేష హోమాలు జరిగాయి. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఏపి.శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు, నారాయణ, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ధనంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

తిరుపతి మహిళా పోలీస్ శాంత కుమారికి జాతీయ కర్లింగ్ ఫ్లోర్ ఛాంపియన్‌షిప్ అవార్డు

విశాలాంధ్ర - తిరుపతి : రెండోవ జాతీయ కర్లింగ్ ఫ్లోర్ ఛాంపియన్‌షిప్ 2023 ఇటానగర్ 19 నుండి 21 వరకు జరిగిన పోటీలలో 9 రాష్ట్రాలు నుండి పాల్గొన్నారు. 400 మంది క్రీడాకారులతో సీనియర్ టీమ్ ఎబి.శాంత కుమారి, సాయి సుమతి,కవిత, మరే సుషమ, 3వ స్థానం'లో నిలిచారు. మిక్స్‌డ్ టీమ్ ఎ బి.శాంతి కుమారి, సతీష్ , 3వ స్థానం మొత్తం 2 పతకం, 3వ ప్యాలెస్ మోడల్ ను అందించారు. ఈ పోటీల్లో గెలిచిన విజేతలకు అరుణాచల్ ప్రదేశ్ సీఎం యోగేశ్వర్ దత్త్ చేతులు మీదుగా ఈ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఛాంపియన్ షిప్ మిక్స్ విభాగంలో బ్రోన్జ్ మరియు మహిళా విభాగంలో బ్రోన్జ్ పథకాన్ని సాధించిన తిరుపతికి చెందిన బి.శాంతకుమారి(ఎమ్మెస్కే) అలిపిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నరు. ఈమెకు రెండవ నేషనల్ కర్లింగ్ ఫ్లోర్ ఛాంపియన్ షిప్ తొమ్మిది రాష్ట్రాలలో పాల్గొన్న దానిలో సీనియర్ విభాగంలో మూడవ స్థానంతో పాటు మిక్స్ పథకాన్ని కైవసం చేసుకొని మొత్తంగా రెండు పథకాలను అరుణాచల్ ప్రదేశ్ సీఎం చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అరుణాచల్ ప్రదేశ్ క్రీడామంత్రి, మూడవ ఇండియన్ వెజిలర్ 2012 యోగేశ్వర్ దత్, తదితరులు పాల్గొన్నారు.

కలపాడు ఈశ్వరయ్య తిరుణాల పాల్గొన్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర- వెంకటగిరి : తిరుపతి జిల్లా,వెంకటగిరి మండలం కలపాడు గ్రామంలో ఈశ్వరయ్య స్వామి తిరునాళ్ళు వేడుకల్లో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ హిమశ్రీ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్,చైర్మన్ ఎన్.శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రసాద్ ఆహ్వానం మేరకు... కలపాడు గ్రామస్తులు డాక్టర్ మస్తాన్ యాదవ్ ఘన స్వాగతం పలికారుఈశ్వరయ్య స్వామి గుడి నందు స్వామి వారిని దర్శనం చేసుకున్న అనంతరం గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిం చారు. ఈశ్వరయ్య స్వామి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పొందిసేవ కార్యక్ర మంలో గ్రామస్తులతో కలిసి డాక్టర అడుగులు వేశారు. లివారితో పాటు ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, డాక్టర్ మస్తాన్ యాదవ్ గారి స్నేహితులు, పొందిసేవ కార్యక్రమంలో పాల్గొని అడుగులు వేశారు.

వెంకటగిరి హాబీబా మసీదును సందర్శించిన జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సిరాజ్ బాషా

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి క్రాస్ రోడ్డు సమీపంలో 7వ వార్డులో ఉన్న మసీదు హాబీబా ను తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్.సిరాజ్ బాషా సందర్శించారు. తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్, హాబీబా మసీదు అధ్యక్షులు గౌస్ బాషా ఆహ్వానం మేరకు వచ్చిన ఛైర్మన్ సిరాజ్ భాషను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మసీదులో ఉన్న సమస్యలను వివరించి ఛైర్మన్ సిరాజ్ భాషకు వినతిపత్రం అందజేశారు హాబీబా మసీదు కమిటీ సభ్యులు. మసీదులో సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిస్కారం చేస్తానని జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ సిరాజ్ బాషా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అయ్యా..! సిమెంటు రోడ్డు పనులు చేపట్టేదెపుడో...?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ఈ చిత్రం చూడండి. శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారంలోని త్యాగరాజవీధి ఇదీ. ఈ వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేయాలంటూ ఓ కాంట్రాక్టరు వారం రోజుల కిందట వీధిని తవ్వేశారు. తమ వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేస్తేన్నారని త్యాగరాజవీధి వాసులు అందరూ ఆనంద పడ్డారు. వారం రోజులు దాటినా సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించలేదు. సిమెంటు రోడ్డు నిర్మాణం కోసం దారి తవ్వేయడంతో జనం బాగా ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా తరచూ ఇక్కడ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ సమస్యను గుర్తించి సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి పురపాలకశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని త్యాగరాజవీధి వాసులు కోరుతున్నారు. ఒకవేళ పనులు చేపట్టక పోతే రోడ్డును యథాస్థితిలో ఉండే విధంగా చదును చేయాలని వారు కోరుతున్నారు.

పోలేరమ్మ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుస్తాం

విశాలాంధ్ర -వెంకటగిరి : పోలేరమ్మ ఆశీస్సులతో వెంకటగిరి ఎమ్మెల్యేగా మస్తాన్ యాదవ్ ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటిని కచ్చితంగా ప్రజలు గెలిపిస్తారని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వెంకటగిరి మీడియా సమావేశంలో తెలిపారు వెంకటగిరి కి ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ తో కలిసి వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ దర్శించుకున్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నేను ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నానని పోటీ చేసిన కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు పోలేరమ్మ ఆలయంలో మంచి దర్శనం ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హోరా హోరీగా.. చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నీ..!

సత్తా చాటుకుంటున్న గ్రామీణ యువత - రూ.20వేలు విలువైన క్రికెట్ కిట్లు పంపిణీ

- మ్యాచ్ లను నిరంతరం పర్యవేక్షించిన హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలో యువతకు నిర్వహించే క్రికెట్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి.చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. బ్యాట్ చేతబట్టి బరిలోకి దిగిన ప్రతి ఒక్క క్రీడాకారుడు విజయమే లక్ష్యంగా పరుగు పెట్టారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట సమీపంలోని వైఎస్ఆర్ క్రీడామైదానంలో మంగళ వారం జరిగిన క్రికెట్ పోటీల్లో యువత సిక్సర్లు కొడుతూ పరుగుల వర్షం కురిపించగా కొంత మంది బౌలింగ్ లో సత్తా చాటుతూ వికెట్లు పతనంలో తమ ప్రతిభ చాటుకున్నారు.బంతులను బౌండరీలు దాటిస్తూ జట్టు స్కోర్ ను అమాంతం పెంచుతూ ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపారు. టోర్నమెంట్ లో క్రీడాకారులు మధ్య చిన్న పాటి విభేదాలు తలెత్తగా నిర్వాహక కమిటీ సర్దుబాటు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి శిక్షణ పొందిన అంపైర్లతో పర్యవేక్షణ చేయిస్తున్నారు. టోర్నమెంట్ లో అంపైర్లదే తుది నిర్ణయం కావడంతో క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. గత పది రోజులుగా జరిగే చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నీని చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి అభిమానులు తరలి వస్తున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ లో నిరంతర పర్యవేక్షణ..: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనలతో ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు క్రికెట్ టోర్నమెంట్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి మ్యాచ్ ను మోహిత్ రెడ్డి స్వయంగా ప్రారంభిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ మెడల్స్, క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్నారు. దీంతో క్రీడాకారులు సెల్ఫీలు తీసుకుంటూ యువత తమ అభిమానం చాటుతున్నారు. అలాగే హర్షిత్ రెడ్డి టీ షర్టులు, పార్టిసిపేట్ సర్టిఫికెట్ లను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తూ మ్యాచ్ మొత్తాన్ని పర్యవేక్షణ చేస్తున్నారు. ఏదేనీ రెండు జట్లు మధ్య విభేదాలు వస్తే సర్దుబాటు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

అందరికీ ఉచితంగా భోజనం పంపిణీ..: తుమ్మలగుంట వేదికగా జరిగే క్రీడోత్సవంలో క్రీడాకారులకు రుచికరమైన మాంసాహార భోజనం అందిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచితంగా భోజనం పంపిణీ చేస్తున్నారు. ఎంతో రుచి కరమైన వంటలతో తయారైన భోజనం క్రీడా కారులతో పాటు మ్యాచ్ లను చూసేందుకు వచ్చే వారందరికీ పంపిణీ చేస్తుండగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ముక్కంటి సేవలో మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.సందీప్ కుమార్ సి మోరే కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

"ఎమ్మెల్యే గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం"

- పులివర్తి సుధారెడ్డి.

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం: తెలుగుదేశం పార్టి కార్యకర్తలతో ముఖాముఖీ కార్యక్రమం లో భాగంగా యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతి లో పర్యటించారు. కొట్టాకడపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానికులు సుదర్శన్ మాట్లాడుతూ సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని విద్యుత్ తీగలు వేలాడుతున్నా చెప్పినా అధికారులు పట్టించుకోలేదని అన్నారు. తాగ్నునిటి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదు స్థానిక నాయకులని తెలిపారు. మండల తెలుగుయువత అధ్యక్షులు నిరంజన్ మాట్లాడుతూ తలకోన ఏరు రోడ్డు వర్షాలకు కొట్టుకపోయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోలేదని విమర్శించారు. స్థానికంగా 600 రేషన్ కార్డులకు ఒకే రేషన్ షాప్ ఉందని సుమారు మూడు కిలోమీటర్లు నుంచి గ్రామల ప్రజలు నడుచుకుని వెళ్లాలని తెలిపారు ఇంటింటికి రేషన్ కార్యక్రమం ఆటకెక్కిందని తెలిపారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రలోభ పెట్టే కార్యక్రమం లో బిజీ గా వున్నారని నిరంజన్ విమర్శించారు. పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ సుమారు పదిహేను వందల ఓట్లు ఉన్నపంచాయతీలోనే ఇన్నిసమస్యలు ఉంటే మండలం లో ఎన్ని సమస్యలు ఉంటయో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు అభివృద్ధి చేశామని ప్రజాప్రతినిధులు చెప్పుకోవడంకాదు ప్రజాసమస్యలపై బహిరంగ చర్చకు సిద్దమని సుధారెడ్డి తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు పార్టిని కష్టపడి గెలిపించండి మీకు అండగా మేము ఉంటాము, ఏ సమస్య వచ్చినా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

గంగమ్మ జాతరలో మోహిత్ రెడ్డి సందడి

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం అవిలాల, వెంకటపతి నగర్ పంచాయతీల్లో మంగళవారం జరిగిన గంగమ్మ జాతరలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందడి చేశారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్లి జాతర జరిగే గ్రామాల్లో సమర్పించారు. అవిలాల పంచాయతీ అంబేద్కర్ కాలనీలో గంగమ్మ తల్లికి సారెను తీసుకు వెళ్లిన మోహిత్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లోకనాథ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అలాగే వెంకటపతి నగర్ పంచాయతీలో చిన్ని యాదవ్ తన అనుచరులతో కలసి మోహిత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత మోహిత్ రెడ్డి స్థానికులతో కలిసి సరదాగా కొంత సమయం అమ్మవారి ఆలయం వద్ద గడిపారు. ఈక్రమంలో పలువురు యువకులు ఆయనతో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

మోటార్లకు మీటర్లు రైతులకు ఉరుతాళ్ళు2విద్యుత్ చార్జీలు తగ్గించాలి: టిడిపి

విశాలాంధ్ర- పెళ్ళకూరు : మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద గల సబ్ స్టేషన్ నందు మంగళవారం సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నెలల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ,పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంచి. కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యుత్ బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నె లవల మాట్లాడుచూ మోటార్లకు మీటర్లు పెడితే అవి రైతుల పాలిట ఉరి తాళ్ళుఅవుతాయని, పాదయాత్రలో రైతుల పాలిట దైవంగా కనిపించిన జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం వారి పారిట దెయ్యం గా మారాడని, సుమారు 58 వేల కోట్ల రూపాయలు రైతులపై విద్యుత్ భారం పడిందని, రాష్ట్రాన్ని నవరత్నాలతో అభివృద్ధి చేస్తానని, నామరూపాలు లేకుండా చేసే విధంగా ఆయన విధానాలు ఉన్నాయని ఎద్దేవా చేశాడు. జగన్మోహన్ రెడ్డి అరాచకాలను ప్రజల గమనిస్తున్నారని త్వరలోనే చమర గీతం పాడుతారని ఆయన తెలియజే శారు. సామాన్య ప్రజలు పై ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి వారి పాలిట శాపాలకు మారిందని మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.రమేష్ నాయుడు, కే గోపాల్ రెడ్డి, అవధానం సుధీర్, శేఖర్ నాయుడు, కందమూడి శివయ్య, కే.మునేష్, మురళి నాయుడు, జి శ్రీనివాసులు, బాలయ్య, వెంకటాచలపతి, ఏడుకొండలు , వి. రమణయ్య, కె.వి నాయుడు, సుగుణమ్మ, సుజాతమ్మ, గోపాల్, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కారం దిశగా చర్యలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర- తిరుపతి : శెట్టిపల్లి భూముల పరిష్కారంపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం. ఈ సమావేశంలో శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారదిశగా చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు .డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల పరిష్కారానికి తగిన సిబ్బందిని నియమించి ప్రక్రియ వేగవంతం చేయాలనీ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటరమణ రెడ్డి మేయర్ డాక్టర్ శిరీష కమీషనర్ హరిత ఐఏఎస్ ఆర్డీఓ కనకనరసారెడ్డి అర్బన్ ఎమ్మార్ వెంకటరమణ డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళీశ్వర్ అడిషనల్ కమీషనర్ సునీత ఇతర రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్వీపర్ పని చేయకుంటే సరెండర్ చేస్తా....

నెలకు వెయ్యి ఇవ్వకుంటే స్వీపర్ పని చేయాల్సిందే

ఎఫ్ ఎన్ ఓ మాకు అవసరం లేదు అంటూ బెదిరింపులు

విశాలాంధ్ర - బాలాయపల్లి : నెలకు వెయ్యి ఇవ్వకుంటే స్వీపర్ పని చేయాల్సిందే లేకుంటే జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయానికి సరెండర్ చేస్తానంటూ ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ని వైద్యాధికారి బెదిరింపులకు గురిచేస్తున్న వైనం బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది.ఎన్నో ఏళ్లుగా బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ కు జీతం ఇస్తున్నా కొత్తగా వచ్చిన ఎఫ్ ఎన్ ఓ ను స్వీపర్ పని చేయాలని లేకుంటే ఎఫ్ ఎన్ ఓ మాకు అవసరం లేదని సరెండర్ చేస్తానంటూ బెదిరించడం లోని అంతర్యం ఏమిటని ఆరోగ్య కేంద్రంలో లోని సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నారు .ఏదీ ఏమైనా ఉన్నతాధికారులు స్పందించి చిరుద్యోగులను రక్షించాలని సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

వెంకటగిరిలో రాజారెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలో వైయస్ రాజారెడ్డి 28వ వర్థంతి సందర్భంగా స్థానిక పాలెం కోట రోడ్ లోని తన నివాసం వద్ద రాజారెడ్డి అనుచరుడు వైసీపీ సీనియర్ నాయకులు మంగళపురి వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు 1998 నుండి ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం వస్త్ర దానం అలాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు: డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : నేరాల నియంత్రణలో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్, రాజా వీధి, కుమ్మర వీధి, కుబార్ వీధి.. ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పై డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి సీసీ కెమెరాలు ఏర్పాటు సంస్థ టెక్నీషియన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు జరిగినప్పుడు. ముద్దాయిలను త్వరతగతిన గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో క్వాలిటీతో కూడిన సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరిగినప్పుడు ముద్దాయిలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతామని వెల్లడించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో రూరల్ సిఐ దశరథ రామారావు ఏఎస్ఐలు, పాన్ బ్రోకర్స్ అండ్ జ్యువెలరీ అసోసియేషన్ నిర్వాహకులు సోమి శెట్టి చెంమరామయ్య, సేగు ప్రసాద్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

వైఈపీఏ గౌరవాధ్యక్షులు

విశాలాంధ్ర - గూడూరు : 10వ తరగతిలో 500 ఆ పైన మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించనున్నట్లు వైఈపీఏ గౌరవ సలహాదారులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్అన్నారు. మంగళవారం వనజాకృష్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26వ తేదీన శుక్రవారం నెల్లూరు విజయమహల్ గేట్ దగ్గర ఉన్న ఎంసీఎస్ కల్యాణ మండపంలో 500 ఆ పైన మార్కులు సాధించిన గూడూరు డివిజన్ నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి డివిజన్లలో ఉన్న యాదవ విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్, నెల్లూరు నగర శాసన సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పోలిబోయిన అనిల్ కుమార్ యాదవ్, మాజీ శాసన మండలి సభ్యులు, తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ , విశ్రాంత ఐఏఎస్ ఆఫీసర్ పి. కృష్ణయ్య, మరి కొంతమంది ప్రముఖులు విచ్చేసి ప్రతిభా పురస్కారాలు అందిస్తారని తెలిపారు. విద్యార్థులకు కెరీర్ గైడేన్స్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. యాదవ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలసిందిగా కోరుతున్నామన్నారు. 500 మార్కులు ఆ పైన సాధించిన విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ కార్యదర్శి మునిమోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

150 మందికి చీరల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని షాదీ మంజిల్ లో మంగళవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ 55 వ జన్మదినాన్ని రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ మొదటి నుండి పార్టీకి వెన్ను దన్నుగా ఉన్న వారిలో ముస్లిం మైనారిటీలు మొదటి స్థానంలో ఉంటారనన్నారు. ఈ పుట్టినరోజు నాకు గుర్తుండి పోతుందని నా జన్మదిన వేడుకలు ను ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహించి నా చేతుల మీదుగా దుస్తుల పంపిణి చేయడం మీ అందరి సమక్షంలో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు పండుగ రోజని పార్టీ అధికారంలోకి వచ్చి ఇదే రోజున నాలుగేళ్లయిందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడంతో మాకం దరికి పండుగే అన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ గఫూర్ మాట్లాడ ుతూ మురళీధర్ అన్న పుట్టినరోజు సందర్భంగా 150 మందికి చీరలు పంపిణీ చేయడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. వైసీపీ యువ నాయ కులు ఈద్గా యూత్ షబ్బీర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతో షంగా జీవించాలన్నారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా మగ్దూమ్ భాయ్ రాజకీయంగా ఎన్నో కార్యక్రమాలు కలసి చేశామని ఓ రకంగా అన్న, గురువు మగ్దూమ్ భాయ్ అన్నారు. ముఖ్యంగా అభిమాన నాయకుని జన్మదినం సందర్భంగా మంచి సేవా కార్యక్రమంతో పాటు కేక్ కటింగ్ గజమాలతో సత్కారం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. మగ్దూమ్ భాయ్ టీంకు అభినందించారు. ఎంపిపి గురవయ్య మాట్లాడుతూ మురళీధర్ అన్న జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం జలీల్, షబ్బీర్, బాబు లు గజమాల, శాలువాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, గఫూర్, జలీల్, బాబు, షబ్బీర్, బిఎస్ఎన్ ఎల్ యస్దాని, అల్తాఫ్, నాజిని, జమీర్, అర్షద్, ఎస్దాని, కరిముల్లా, విహారికుడు, కాంద్ర నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీగో సంరక్షణ ట్రస్ట్ సభ్యులుగా రామ్ సునీల్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి కి చెందిన దేవపట్ల హరనాథ రెడ్డి(ఎస్ డి హెచ్ఆర్) విద్యాసంస్థల డైరెక్టర్ డి.రామ్ సునీల్ రెడ్డి టీటీడీ గోసంరక్షణ ట్రస్ట్ సభ్యుడిగా నియమితు లయ్యారు.గత ఏడాది ఆయన్ను ఇదే పదవిలో నియమించిన టీటీడీ ఆయన సేవలను గుర్తించి మరో ఏడాది పాటు పదవీ కాలాన్ని పొడిగించింది.ఈ మేరకు మంగళవారం టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పలువురు రామ్ సునీల్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జాతీయ ఉపాధిహామీ పనులు బేష్

విశాలాంధ్ర - కార్వేటినగరం: నియోజకవర్గంలో చేపడుతున్న జాతీయ ఉపాధి పనులు సంతృప్తి కరంగా ఉందని కేంద్ర బృందం పేర్కొంది. సోమవారం నియోజకవర్గంలోని పెనుమూరు, కార్వేటి నగరం మండలాల్లో జరిగి ఉపాధి హామీపనులను కేంద్ర బృంధం(ఢిల్లీ)పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి బృంధం సభ్యులు సచిద్ర కుమార్ పట్నాయక్, డాక్టర్ సోమేంద్రకుమార్ మాటాడుతూ నియోజకవర్గంలో కార్వేటినగరం, పెనుమూరు మండలాల్లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, మొక్కలు పెంచడంలో అత్యంత ప్రాధాన్యత కల్పించినట్లు పేర్కొన్నారు. రూఫ్వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయడం వల్ల భూమిలో గతం కంటే నీటి శాతం పెరిగిందని తెలిపారు. అదే విధంగా అన్నూరు వద్ద ఉపాధి హామీ ద్వారా నాటిని మొక్కలను పరిశీలించారు. కార్వేటినగరం ఐటీఐ కళాశాల. ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణంలో నిర్మాణం చేపట్టిన హార్వెస్టింగ్ పనులను, పరిశీలించడమే కాకుండా విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న మెనూను పరిశీలించి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గంగా భవానిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెనుమూరు మండలంలో రెన్నోవేషన్ అమృత్ సరోవర్ పాండ్ను పరిశీలించారు. అలాగే గుత్తావాండ్లఊరు. మటంపల్లి గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీంతో కేంద్ర బృందాన్ని అధికారులు కాలువలతో ఘనంగా సన్మానించారు. ఏం చెంది ఏఓడీలు సోదన్బాబు, సునీల్, ఎంపీడీవా మోహనిమురు ఏపీఏ జాహ్నవి,ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ మనోహర్ నాయుడు,విక్రమ్ రెడ్డి,సర్పంచ్లు ధనంజయవర్మ, సుందర్రాజ్ పలువురు పాల్గొన్నారు.

వైభవంగా తూగుండ్రంలో గంగమ్మ జాతర వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని తూగుండ్రం గ్రామంలో గంగమ్మ జాతర వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఇంటింటి నుంచి గ్రామ వీధుల్లో పలకల వాయిద్యాల నడుమ మహిళలు అంబళ్ళను తీసుకొచ్చి గంగమ్మ ముందు ఏర్పాటుచేసిన డ్రమ్ములలో పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరిగెతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. అనంతరం గంగమ్మకు కుంభకూడు వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త రామసామి శేఖర్ మొదలి , పలువురు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని గ్రామ దేవత శ్రీ బంగారమ్మకు మంగళ వారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిం చారు. అనంతరం వివిధ పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గుట్టను మింగేస్తున్న భూ బకాసురులు

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలో కొందరు భూ బకాసురులు గుట్టల సైతం మింగేస్తున్నారు ఎల్ఎన్ పురం లో ఉండే రెవిన్యూ గుట్టను కొందరు ఆక్రమదారులు జెసిపి లతో చదును చేసుకుంటున్న రెవిన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఈ అడివి ప్రజలకు మూగజీవాల అవసరాలకు ఎన్నో సంవత్సరాలుగా ఇది ఉపయోగపడుతున్నదని దీనిపై కొంత కాలంగా ఆక్రమదారుల కన్ను పడిందని దీంతో ఈ అడవి ఉనికి పూర్తిగా కోల్పోతున్నదని వార న్నారు మంగళవారం నాడు ఈ ఆక్రమణలు ఆపడానికి వెళ్లిన గ్రామస్తులు అక్కడే ఉన్న ఒక రెవిన్యూ అధికారిని ప్రశ్నించగా అందుకు అతను ఇది పట్టా భూమి కిందకు వస్తుందని గ్రామస్తులకు వివరించాడు దీంతో గ్రామస్తులు ఇందులో నిజాలు లేవని మాకు తెలిసినప్పటి నుంచి ఇది ప్రభుత్వ భూమిఅని ఇప్పుడు పట్టా భూమి అలా అయిందని దీనిపై ఉన్నత అధికారులు స్పందించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని లేదంటే ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

కరెంట్ కోతలతో పాటు చార్జీల పెంపుతో ప్రజలు ఇక్కట్లు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : వైసీపీ ప్రభుత్వం హయాంలో కరెంటు కోతలతో పాటు విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని పలువురు టిడిపి నేతలు ధ్వజమెత్తారు. మంగళవారం గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో కరెంటు సబ్ స్టేషన్ దగ్గర కరెంటు కోతలు, విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని మండల అధ్యక్షులు బి. స్వామిదాస్ అధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, దేవసుందరం, శ్రీధర్ యాదవ్, కోదండరెడ్డి,మునిరాజ యాదవ్,శివప్రసాద్,చిట్టిరెడ్డి,హరీప్రకాష్, జ్యోతియా దవ్,ఆనం దబాబు,జాన్,విశ్వనాదం,సుబ్రమణ్యం,రాజేంద్రన్,మునస్వామి,వెంకటేష్నాయుడుపాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

విశాలాంధ్ర - సోమల: రాష్ట్ర ప్రభుత్వం 2023 విద్యా సంవత్సరం గాను ప్రభుత్వ బదుల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక సోమల మండలానికి రావడంతో విద్యాశాఖ అధికారులు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు భద్రపరచడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు శివ అనూష మంగళవారం రోజున విద్యా కానుకలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ అధికా రులు శివ అనుషాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే విద్యా కానుక అయినప్పటికీ ప్రభుత్వ బదులలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య సామాగ్రి అందించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు పాఠశాల పునః ప్రారంభం అయిన వెంటనే విద్యార్థులందరికీ ఈ విద్యా కానుక అందించడం జరుగుతుందని తెలియజేశారు విద్యార్థులు ఈ విద్యా కానుకలను సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతులకు మరిన్ని ప్రోత్సాహాలు అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో పాడి రైతులకు మరిన్ని ప్రోత్సాహాలు అందించి, పాడి రైతులకు పాల ద్వారా అధిక ఆదాయం వస్తుందన్న సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశాలు నందు శిక్షణ కలెక్టర్ మేఘ స్వరూప్ తో కలిసి శాంతిపురం వి. కోట, రామకుప్పం మండలాలలో పాల ఉత్పత్తి పెంపొందించుటకు డివిజనల్ కోఆపరేటివ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతులకు పాల ద్వారా అధిక ఆదాయం వస్తుందని దీనిపై రైతులకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. జగనన్న పాలవెల్లువ లో బాగంగా శాంతిపురం వి.కోట రామకుప్పం, మండలాల పరిధిలోని గ్రామాలలో గతంలో 74 పాల సేకరణ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అదనంగా మరో 27 పాల సేకరణ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, మండలాల పరిధిలోని గ్రామాల లో ని పాడి రైతులను గుర్తించి ఏపీఎంలు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని పాడి రైతులతో మాట్లాడి పాల ఉత్పత్తిని పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏపిడి తులసి, డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ మంగళవారం చిత్తూరు మండలం బిఎస్ఆర్ పేట. క్రాస్ రోడ్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ,రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని. ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని అదేవిధంగా రైతులకు బోరుబావులకు మీటర్ల బిగించరాదని . ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేయరాదని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదు సంవత్సరములు విద్యుత్ ఛార్జీల పెంచలేదని రైతులకు కరెంటు కోత లేకుండా సక్రమంగా విద్యుత్ సరఫరా చేశారని. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికి ఏడుసార్లు విద్యుత్ చార్జీ లు పెంచి ప్రజలపై భారం వేసింది అన్నారు. ప్రైవేటు సంస్థల నుండి విద్యుత్ కొనుగోలు చేసి వారికి అధిక విద్యుత్ రేట్లు ఇచ్చి. ప్రజలపై ఆ భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో చిత్తూర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్. చిత్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శశి కార్ బాబు. యన్. రఘు. చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేష క్. చిత్తూరు నియోజకవర్గ రైతు అధ్యక్షులుదేవ రాజులు నాయుడు. కుర్చివేడు సర్పంచ్ దిలీప్. తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంత నాయుడు.జాఫర్ నటరాజు రెడ్డి. కందా స్వామి. సురేష్. షా ద్రక్. మనోహర్ నాయుడు. బో గురెష్. బుజ్జి .దినకర్. బాలాజీ. మోహన్.లోకనద రెడ్డి. గ్నన శేఖర్ రెడ్డి. హనుమంతనాయుడు. బాబు. తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఏ పి సిఓఈ చిత్తూరు జిల్లా చైర్మన్గా పి.బి.బాలసుబ్రహ్మణ్యం

పలమనేరు - విశాలాంధ్ర : ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ కార్యవర్గ సమావేశం సోమవారం రాష్ట్ర జేఏసీ డిప్యూటీ సెక్రటరీ పి.పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి ఆర్.సి .రోడ్ లోని ఈ.ఎస్.ఐ ఆసుపత్రిలో జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా రెండు జిల్లాలుగా ఏర్పడినందున యూనియన్ ను మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా చిత్తూరు, తిరుపతిలకు విడివిడిగా కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొన్నట్లు ఆమె తెలిపారు. ఈ ఎస్ ఐ ఆస్పత్రి ఆవరణలో జరిగిన చిత్తూరు జిల్లా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సమావేశంలో జిల్లా జేఏసీ చైర్మన్ గా పి.బి. బాల సుబ్రహ్మణ్యంను రాష్ట్ర జేఏసీ, జిల్లా జెఏ సి నాయకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర జేఏసీ చైర్మెన్ సుమన్ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు తెలిపారు.చైర్మన్ గా రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగు తారని వారు తెలిపారు,ఈ సందర్భంగా నియామక పత్రాన్ని రాష్ట్ర జేఏసీ డిప్యూటీ సెక్రటరీ పద్మజా రెడ్డి చేతుల మీదుగా అందించారు.తన స్నేహితుడు మిత్రుడుకి ఈ పదవి రావడం పట్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వర్షం వ్యక్తం చేశారు.

పుస్తకాలతో స్నేహం చేయాలి

విశాలాంధ్ర - పలమనేరు : ప్రతి ఒక్కరూ పుస్తకాలతో స్నేహం మానవ వికాసం సాధ్యం అవుతుందని మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా బైక్ యాత్ర చేస్తున్న మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి అన్నారు.యాత్రలో భాగంగా ఆయన మంగళవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తల్లిదండ్రులు పిల్లలు పుస్తకాలతో స్నేహం చేసే విధంగాప్రో త్సహించాలన్నారు.పిల్లలకు పుస్తకాలు అందించే విషయంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆవశ్యకత తెలిపేకరపత్రాలను ఆవిష్కరిం చారు. పుష్పా, తులసి నాదం నాయుడు, పలమనేరు బాలాజీలు మంచి కంటిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోజొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, ఆబిదాలీ,గిరిధర్ మూర్తి, శ్రీపురం సీతారామయ్య,నరేంద్ర, మురళి,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

- పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని కొలమాసనపల్లి సచివాలయంలోని సాకేవూరు బేలుపల్లి క్రాస్, కూర్మాయి, మారుమూరు, దుగ్గినవారిపల్లి గ్రామాలలో జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు గారితో కలిసి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కార్యక్రమం నిర్వహించి 460 గృహాలను సందర్శించడం జరిగింది.మారుమూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత జయప్ప ప్రభుత్వ పరిపాలన పట్ల ఆకర్షితులై వైఎస్సార్ సీపీలోకి రావడం జరిగింది..బీసీ ఎస్సీ ఎస్టీ, మైనారిటీలు చేయి చాపకుండా ప్రభుత్వమే సుమారు రూ.2.10 లక్షల కోట్లు డీబీటీ ద్వారా పొందారు. టీడీపీ పాలనలో నాయీ బ్రహ్మణులు నేత కార్మికులు మత్స్యకారులను విస్మరించబడ్డారు. ఇవాళ మత్స్యకారభరోసా నేతన్న నేస్తం, చేదోడు, వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా ద్వారా నేరుగా డబ్బులు అందించిన ఘనత వైయస్ జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, రంగనాథ్, బాలాజీ నాయుడు, చెంగారెడ్డి, గజేంద్ర, తిరుమలేష్, గోవిందప్ప, మేనక, శ్రీనివాసులు, ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు కోఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయమునందు గంగ జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప లచే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం ఆభరణాలు సమీప గ్రామాలైన వజ్రాలపురం బొమ్మాయి పల్లె, తిమ్మాజి పల్లె, కరడి వారి పల్లె, రామానాయుడు పాల్యం ,తదితర గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆలయం ముందు అంబళ్ల పోసి పొంగళ్ళు పెట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు .అనంతరం దాత జి ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత ఈశ్వర్ నాయుడు సహకారంతో ఏర్పాటుచేసిన జబర్దస్త్ కళాకారులతో ఏర్పాటు చేసిన వివిధ రకాల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి.

జగనన్న విద్యా కానుక పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

విశాలాంధ్ర - సోమల: రాష్ట్ర ప్రభుత్వం 2023 విద్యా సంవత్సరం గాను ప్రభుత్వ బదుల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక సోమల మండలానికి రావడంతో విద్యాశాఖ అధికారులు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు భద్రపరచడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు శివ అనూష మంగళవారం రోజున విద్యా కానుకలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ అధికారులు శివ అనుషాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే విద్యా కానుక అయినప్పటికీ ప్రభుత్వ బదులలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య సామాగ్రి అందించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు పాఠశాల పునః ప్రారంభం అయిన వెంటనే విద్యార్థులందరికీ ఈ విద్యా కానుక అందించడం జరుగుతుందని తెలియజేశారు విద్యార్థులు ఈ విద్యా కానుకలను సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఆవరణంలో టిడిపి నాయకులు నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం సబ్ష్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసన చేపట్టమన్నారు. సైకో పోవాలి,సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి ఎం జనార్దన్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి దామోదరం,చిత్తూర్ పార్లమెంట్ రైతు అధ్యక్షులు ఎస్ నాగేశ్వరరాజు, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు రవి యాదవ్, నాయకులు నౌషద్,సోమశేఖర్, మురళి, గోవిందరాజులు, చెల్లయ్య, నోమేష్, హేమంత్ రెడ్డి,సంధాని,అన్నములై,చిరంజీవి, దాము,లక్ష్మణ రాజు,కేశవులు,జయచంద్ర, దేవా రెడ్డి, తిరుమల,గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య

మెరుగైన మౌళిక వసతులు కల్పన : ప్రగతి సంస్థ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతులతోపాటు నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రగతి సంస్థ సిబ్బంది కోరారు. ప్రగతి సంస్థ, తిరుపతి వారి ఆధ్వర్యంలో రేణిగుంట మండలం లోని వెదుళ్లచెరువు, మామండూరు, చైతన్యపురం గ్రామాలలో బడి ఈడు పిల్లల తల్లి తండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పవలసినదిగా కోరారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాడు నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన తదితర కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్యను, మౌళిక సౌకర్యాల కల్పన ప్రభుత్వం కల్పించడం జరుగుతోందని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పవలేనన్న ఉద్దేశ్యాలతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని గ్రామాలలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వెదుళ్లచెరువు ప్రధాన ఉపాధ్యాయులు హరి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు విద్యాభివృద్ధి కొరకు ఉచిత బోజనం, బట్టలు, పుస్తకములతో పాటు మౌళిఖ వసతుల కల్పనకు అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వారు చేపట్టం జరిగిందని తెలిపారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రగతి సంస్థ ద్వారా మండలం లోని గ్రామాలలో బడికి పోని పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్చడం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల వలన కలుగు నష్టాలను గురిచి ప్రజలకు తెలియచేయడం తో పాటు బాలల హక్కుల సాధనకై కృషి చేయుచున్నదని తెలిపారు. అలాగే బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు కొరకు గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, తల్లి తండ్రుల కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, బాలల సంఘం సభ్యులతో పాటు, ప్రగతి సిబ్బంది సుమలత పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ మంగళవారం ఏపీడీ ప్రేమ్ కుమార్ తో కలిసి తనిఖీ చేశారు. చెరువు, గుంత పూడిక పనులను పరిశీలించారు. కూలీలకు మార్కింగ్ ఇచ్చి పని చేయిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. పని వద్ద కనీస సౌకర్యాలు రోజూ వుండేలా చూడాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. పని వద్ద నీడ, నీరు, ప్రథమ చికిత్స పెట్టెలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దళిత, గిరిజన కుటుంబాలు అందరికీ పనులు కల్పించాలని, టార్గెట్ ప్రకారం లేబర్ తగ్గకుండా చూడాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏపీవో క్రిష్ణయ్య, ఈసి భానుశేఖర్ , ఫీల్డ్ అసిస్టెంట్లు చలమయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

20ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్టు

విశాలాంధ్ర- తిరుపతి : అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలో రెండు వేర్వేరు సంఘటనల్లో 20ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్ను టాస్క్ ఫోర్సు పోలీ సులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ డీఎస్పీ చెంచురాజు అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన విష్ణువర్ధన్ కుమార్ టీమ్ సోమవారం తిరుపతి నుంచి బయలు దేరి అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఎస్ ఆర్ పాలెం రోళ్లమడుగు వద్ద కూంబింగ్ చేస్తుండగా, సాలమాకుల ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, టాస్క్ ఫోర్సు పోలీసులను చూసిన వారు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 10ఎర్రచందనం దుంగలు లభించాయి. అదే విధంగా కోడూరు సబ్ కంట్రోల్ స్టేషన్ నుంచి ఆర్ఐ కృపానందకు చెందిన అల్లిబాషా టీమ్ రాజంపేట రేంజి తుమ్మలబైలు ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు కలికిరి కోన వైపు వెళుతుండగా, కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, దుంగలను పడేసి పారిపోయారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడు కల్లకురిచ్చి జిల్లా వుండక్కాల్ వలవు గ్రామానికి చెందిన గోవిందన్ (47)గా గుర్తించారు. అక్కడ పడి ఉన్న 10ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, అతన్ని అరెస్టు చేశారు. 20ఎర్రచందనం దుంగలు 554కిలోలు ఉన్నాయి. రెండు కేసులు టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేసి, సీఐ బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు. వీటి విలువ రూ.20లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం
తల్లి కొడుకు మృతి

విశాలాంధ్ర- చిత్తూరు: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తల్లి కొడుకు మృతి చెందిన విషాద సంఘటన చిత్తూరు జిల్లాలో చోటుచేసుకుంది. సచివాలయంలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కొడుకు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ షాక్ గురై మరణించగా, కొడుకు మరణ వార్త విన్న తల్లి షాక్ గురై మృతి చెందింది. చిత్తూరు జిల్లా గంగాధర్ మండలం ఎస్ ఎస్ కొండ సమీపంలోని గడ్డం వారి పల్లి చెందిన పవన్(23) యాదమరి మండల పరిధిలో సచివాలయం లో లైన్ మేన్ గా విధులు నిర్వహించేవాడు. వారం రోజుల క్రితం పవన్ స్థానికంగా మరమత్తుల నిమిత్తం ఎల్సీ అనుమతులు తీసుకొని , విద్యుత్ స్తంభం ఎక్కిన సమయంలో కరెంటు అన్ చేయడంతో విద్యుత్ షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు లైన్ మ్యాన్ పవన్ ను హుటాహుటిన వేలూరు సియంసి కి తరలించారు. తమ తప్పిదంతో ప్రమాదం జరిగిందని, భావించిన విద్యుత్ శాఖ అధికారులు పవన్ కు అయ్యే వైద్య ఖర్చులు తామే భరిస్తామని అతని కుటుంబసభ్యులకు హామి ఇచ్చారు. అయితే వేలూరు సియంసి లో చికిత్స పొందుతూ , ప్రాణాపాయంలో ఉన్న లైన్ మ్యాన్ పవన్ సంబంధించి వైద్య బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో డాక్టర్లు అతన్ని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు . దీంతో పవన్ ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తిరుపతిలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మంగళవారం చికిత్స పొందుతూ పవన్ మరణించాడు. తన కుమారుడు మరణ వార్త విన్న అతని తల్లి సరోజమ్మ స్వగ్రామంలో షాక్ తో మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పవన్ మృతి చెందాడని అతని కుటుంబ సభ్యులు మృతదేహంతో చిత్తూరు కలెక్టరేట్ ఎదుట కొంతసేపు ఆందోళన చేపట్టారు. దీనితో అధికారులు జోక్యం చేసుకొని పవన్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళనను విరమించారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – గూడూరు : పొదుపు సంఘాల మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. మంగళ వారం పొదుపు మహిళలకు సౌకర్యవంతంగా గూడూరు పట్టణంలోని తహసి ల్దార్ కార్యాలయ పక్కన ఉన్న మండల సమాఖ్య కార్యాలయంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఆర్డీఓ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మహిళలందరూ ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. బ్యాంక్ అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మం డల సమాఖ్య కార్యాలయానికి ప్రతిరోజు పొదుపు సంఘాల మహిళలు ఎక్కు వగా వస్తూ ఉంటారని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కు సంబంధించి 11 రకాల సేవలు ఈ కేంద్రంలో లభిస్తాయని బ్యాంకుకు వెళ్ళనవసరం లేదని తెలిపారు. మహిళలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. డివిజన్ వ్యాప్తంగా ఇటువంటి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బీ. లీలారాణి, రీజనల్ మేనేజర్ శైలేంద్రనాథ్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, రాజేష్, దివ్య తేజ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే అందలం : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : పార్టీకి అంకితభావంతో నిజాయితీగా పనిచేస్తే అందలం ఎక్కిస్తారని తానే నిదర్శనమని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సనత్‌నగర్‌లో కార్యకర్తలు అభిమా నుల మధ్య ఎమ్మెల్సీ మురళీధర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మెల్యే వరప్రసాద్, అభిమానులు, కార్యకర్తలు, నాయ కులు మేరిగ మురళిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా ఎంతో నిజాయితీగా బాధ్యతలు నిర్వహించానని కొన్ని పరిస్థితుల కారణంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రాలేద న్నారు. నేను చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మె ల్సీగా అవకాశం కల్పించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై అభిమా నంతో నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా నిర్వహిం చడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఇబ్బంది కలిగిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి యామిని, నాయకులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరు నగరానికి చెందిన అహిష్ రెడ్డి మంగళ వారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్య క్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించండి: టీడీపీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి మండలం వాంపల్లె సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... వైసీపీ అధికా రంలోకి వచ్చిన నాలుగేళ్ల వ్యవధిలో ఎనిమిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. ఈనాలుగేళ్లలోరాష్ట్ర విద్యుత్ వినియోగదారులపై రూ.57వేల కోట్లు భారం మోపిందన్నారు. ప్రస్తుతం ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం వేస్తోందన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు తో సామాన్యుల పరస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ ఛార్జీలు తగ్గించక పోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరిం చారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏయమ్ సి చైర్మన్ చెంచయ్య నాయుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రవీంద్రనాథరెడ్డి, సతీష్, సుబ్రహ్మణ్యం నాయుడు, చరణ్, హరి, దొరై రాజ్ రెడ్డి, కృష్ణమ నాయుడు, హరి రాయల్, రమేష్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించండి : టీడీపీ

విశాలాంధ్ర -తొట్టంబేడు: ట్రూఆఫ్ పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... వైసీపీ అధికార ంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగేళ్ల వ్యవధిలో ఎనిమిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. నాలుగేళ్లలో విద్యుత్ వినియోగదారులపై రూ.57 వేల కోట్ల భారం మోపిందన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ పేరుతో పెంచుతున్న విద్యుత్ ఛార్జీలు వినియోగదారులకు భారంగా మారాయన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం వలన సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినా వైసీపీ ప్రభుత్వం సామాన్య ప్రజల గురించి ఆలోచించక పోవడం బాధాకరమన్నారు. ఇక నిత్యావసర సరుకు లపై ధరలు పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజల బతుకులు ప్రశ్నార్థ కంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇసుక, సిమెంటు ,ఇనుము, బస్సు చార్జీలు, ఇంటి పన్ను పెంచడంతో పాటు ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించక పోతే టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి, కంతా రమేష్, మిన్నల్ రవి, చక్రాల ఉష, కాసరం రమేష్, ఉమేష్, గుర్రప్పశెట్టి, గోపినాథ్, డీవీ నారాయణ, ఖాదర్ బాషా, ప్రకాష్ నాయుడు, జిలానీ బాషా, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, వజ్రం కిషోర్, సుమతి, ఆర్ముగం, యాదగిరి, శ్రీలక్ష్మి, అస్మత్, ప్రతాప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంరక్షక కార్యదర్శుల పాత్ర ప్రశంసనీయం: మేయర్, కమిషనర్

గంగజాతరలో మహిళా సంరక్షకులు సమన్వయంతో పనిచేసారు : డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి గంగమ్మ జాతర ఉత్స వాల్లో మహిళా సంరక్షణ కార్యదర్శుల పాత్ర ప్రశంసనీ యమని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. గంగమ్మ జాతరలో చక్కగా విధులు నిర్వహించి ఇతరులకు ఆదర్శనీ యులుగా నిలిచారని మహిళా సంరక్షణ కార్యదర్శులను ద్దేశించి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో విశిష్ట సేవలందించిన తిరుపతి నగరపరిధిలోని సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శులు 61 మందికి తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, తమ్ముడు గణేష్, కార్పొరేటర్ నరేంద్రనాథ్, అదనపు కమిషనర్ సునీత, సెట్విన్ సిఈఓ మురళీలు పాల్గొని వారి సేవలను అభిన ందించి ప్రసంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంరక్షకులు తమకు కేటాయించిన విధులను చక్కగా నిర్వహించారని, ఎప్పుటికంటె బిన్నంగ, ఉత్సహంగా వీరు పని చేయడం ఆదర్శనీయమన్నారు. ఆలయ పరిసరాల్లో సేవలందించడం మొదలుకొని కళా బృందాలను, ప్రజలను సమన్వయం చేసుకొని గంగ జాతర విజయానికి దోహదప డ్డారన్నారు. గంగమ్మ రాష్ట్ర పండుగగా ప్రక టించిన మొదటి జాతరను ఇంటింటికి తీసుకెల్లడమే కాకుండా, ప్రజల నరనరాల్లోకి ఎక్కించేలా జాతరను అద్భుతంగా జరిపించేలా ఎమ్మెల్యే భూమనకరుణాకరరెడ్డి ఆలోచన,తపనను అధికారులు, సిబ్బంది ఆచరించి విజయవంతం చేసారన్నారు. సెట్విన్ ఆధ్వ ర్యంలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన కళా బృందాలు నగరంలో అన్ని వైపులా తిరుగుతూ ప్రజలను జాతర వైపు మళ్లిం చడం జరిగిందన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ తరుపున గంగజాతరకు కావల్సిన శానిటేషన్, నీటి సౌకర్యం, రోడ్డు వెడల్పు చేప ట్టడం జరిగిందని వివరిస్తూ నగరపాలక సంస్థ తరుపున మహిళా సంరక్షణ కార్యదర్శులకు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు అభినందనలు తెలియజేసారు.

భూగర్భ గ్యాస్ పైప్ లైన్ గుంతలను వెంటనే పూడ్చాలి

- సీపీఐ, ఇన్సాఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో భూగర్భ గ్యాస్ పైప్ లైన్ పనుల కోసం తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని, ధ్వంసమైన సీసీ రోడ్ల స్థానంలో నూతన సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ సీపీఐ, ఇన్సాఫ్ సమితిల ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో భూగర్భ గ్యాస్ లైన్ వనుల కోసం సీసీ రోడ్లను ధ్వంసం చేశారన్నారు. తవ్విన గుంతలను పూడ్చకపోవడం దారుణమన్నారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా మాట్లాడుతూ ఏజీపీ సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో మూడు నెలల క్రితం భూగర్భ గ్యాస్ పైప్ లైన్ పనులు ప్రారంభించారన్నారు. చక్కటి సీసీ రోడ్లు ధ్వంసం చేశారన్నారు. యంత్రాలతో గుంతలు వేయడంతో మంచినీటి పైప్ లైన్ కుళాయిలు పగిలిపోయి మురుగు కాలువల్లోని వ్యర్థ నీరు తాగునీటితో కలిసి సరఫరా అయిందన్నారు. ఆ నీటిని సేవించిన ప్రజలు డయేరియా, విష జ్వరాల బారిన పడ్డారన్నారు. దీంతో ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి సమస్య తీసుకెళ్లామన్నారు. దీనికి స్పందించి పనులను తాత్కాలికంగా నిలిపివేశారన్నారు. ప్రస్తుతం మళ్లీ 40 రోజులుగా భూగర్భ గ్యాస్ పైప్ లైన్ పనులను చేపట్టి పట్టణంలోని పెద్ద మశీదు వీధి, సత్రపువీధి, కంచుకోట, సనత్ నగర్, దర్గా వీధి ప్రాంతాలలో గుంతలు తవ్వి పూడ్చకుండా వదిలేశారన్నారు. నెల రోజులు దాటినా కొన్ని చోట్ల మట్టి గుట్టలు కూడా తొలగించలేదన్నారు. నిత్యం ఆ గుంతలలో పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు పడి గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు ధ్వంసం చేస్తున్నా, గుంతలు పూడ్చకుండా వదిలేస్తున్నా, మట్టి గుట్టలు వీధుల్లో దర్శనమిస్తున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. కనీస పర్యవేక్షణ లేకుండా మున్సిపల్ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహ రించడం దారుణమన్నారు. రెండు రోజులలో గుంతలు పూడ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టని పక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పట్టణ ప్రజల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, సభ్యులు షేక్. ఇలియాజ్, హైదర్ అలీ, మహిళలు ఆసీఫా, షంషాద్, నాజిని, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబరాలు

విశాలాంధ్ర- తిరుపతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి నాలుగు సంవ త్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా తిరుపతి ఎంపీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి కేక్ కట్ చేసి కార్యకర్తలకి పంచి పెట్టారు. విజయవంతంగా నాలుగు సంవత్సరాలు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి, అలాగే తిరుగులేని విజయాన్ని అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందిస్తున్న మా ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి వస్తుందని మళ్ళీ మళ్ళీ జగన్ అన్నే ముఖ్యమంత్రి అవుతారని 2024 లో కూడా ఇంతకు మించిన మెజారిటీతో విజయం సాధిస్తామని తెలియజేసారు.

విద్యుత్ వినియోగదారులపై భారం తగ్గించండి : టీడీపీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: విద్యుత్ వినియోగదారులపై ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో మోపిన భారాన్ని తగ్గించాలని తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళ వారం తొట్టంబేడు మండలం కొణతనేరి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గాలి మురళీనాయుడు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలో వచ్చినప్పటి నుంచి విద్యుత్ చార్జీలు పలు దఫాలు పెంచిం దన్నారు. అంతే కాకుండా విద్యుత్ కోతలు విధిస్తూ నాలుగు సంవత్సరాలుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. మోటర్లకు మీటర్లు బిగించి రైతులపై భారం మోపుతోందన్నారు. ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక అని ప్రగల్బాలు పలికి... అధికారంలోకి వచ్చాక రైతును పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. సబ్ స్టేషన్ లో బ్రేకర్ పోయి గత నెల రోజులు అయినా పట్టించుకోలేదని గాలి మురళీనాయుడు వాపోయారు. బ్రేకర్ మార్చకపోవడం వలన ప్రతి ఐదు నిమిషాలకు ఒక సారి విద్యుత్ సరఫరా ఆగిపోతోందన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణి జ్య విభాగం అధ్యక్షులు శేషమ నాయుడు, ఘట్టమనేని శంకర్ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు కన్నలి రత్నయ్య, తెలుగు యువత అధ్యక్షులు సునీల్ కుమార్, మాజీ ఎంపీటీసీ విజయ నాయుడు, రామచంద్ర నాయుడు, బయ్యా రెడ్డి, సాలి రాజా, బీసీ సెల్ నాయ కులు తాతయ్య, మునిరాజా మొదలియార్, సుధాకర్ నాయుడు, పురుషోత్తం, హేమాద్రి, రత్నయ్య నాయుడు, చింతాల్ నాయుడు, చెరుకూరి శంకరనాయుడు, మధు నాయుడు, కమలాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ జడ్పీటీసీ సుబ్బరామయ్య, గుర్రప్ప, కమల్ నాథ్, అయ్యన్నపాత్రుడు, మెరిమి వెంకటసుబ్బయ్య, చలపతి, మధు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గరిగె ఉత్సవం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మకాలనీలో వెలసిన బంగారమ్మ ఆలయంలో జాతర పురస్కరించుకుని మంగళవారం గరిగె ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ముక్కంటి ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. గరిగెను మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, డప్పుల మధ్య ఊరేగించారు. వందలాది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని బంగారమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా బంగారమ్మ జాతరలో భాగంగా ఆలయం వద్ద మైలు ముగ్గు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, అనుబంధ ఆలయాల ఇన్ ఛార్జి లక్ష్మయ్య, ఆలయ సిబ్బంది మునిరాజా, పట్టణ ప్రముఖులు భాస్కర్ రెడ్డి, జగన్నాథం నాయుడు, రాజగోపాల్ రెడ్డి, కప్ప రామాంజనేయులు, ఆలయ పూజారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ అవార్డులు అందుకున్న వాలంటీర్లు

విశాలాంధ్ర - పెళ్లకూరు :మండలంలోని శిరసనంబేడు, చెంబెడు, పునబాక గ్రామ సచివాలయం నందు మంగళవారం సేవా మిత్ర కు సంబంధించి అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు మండల ఎంపీపీ పోలంరెడ్డి. శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, అవార్డులు అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రయ్య ,గోపాలయ్య, శి రసనంభేటీ. శ్యామ్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ మండల అధ్యక్షుడు చంద్రబాబు యాదవ్, సీనయ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరిలో 28వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నుండి 1:00 వరకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఉషోదయ కాలేజీ సమీపానగల బాలుర గురుకుల పాఠశాల నందు శ్రీ వెంకటేశ్వర అరవింద ఐ హాస్పిటల్ తిరుపతి వారిచే జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా టీవీఎస్ శ్రీనివాసులు సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఆపరేషన్ అవసరమైన వారికి అదేరోజు మధ్యాహ్నం తిరుపతి అరవింద ఐ హాస్పిటల్ నందు మధ్యాహ్నం నుంచి జరుపుతున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



విధ్యత్ చార్జీలు పెంపు పై తెదేపా నిరసన

మోటర్లకు మీటర్లు రైతులకు ఉరుతాళ్ళు

విశాలాంధ్ర - చంద్రగిరి: సామాన్య ప్రజలు పై ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి బాధుతుండటాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక తెదేపా కార్యాలయం నుండి ర్యాలీ గా వెళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ చేరుకొని వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిఈఈ శేషాద్రి రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతకాని తనం కారణంగానే విద్యుత్తు ఉత్పత్తి కుంటుపడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గత తెదేపా హయాం లో 24 గంటలు కరెంటు సరఫరా ఉండగా నేడు రోజుకి 24 గంటలు కరెంటు పోతున్నదని ఆరోపిం చారు. మోటార్లు కు మీటర్లు రైతులకు ఉరితాడు లాంటిదన్నారు. విద్యుత్ ఛార్జీలు బాదుడు కరెంటు కోతలు జగన్ రెడ్డి కమీషన్ల దోపిడీ జగన్ రెడ్డి లూటీ అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57 వేల188 కోట్లు రూపాయలు భారం పడిందన్నారు. జగన్ బినామీ ప్రైవేటు విద్యుత్ సంస్థల వద్ద కమిషన్లకు అధిక రేట్లు కు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారన్నారు. టారీఫ్ల కుదింపు స్లాబుల మార్పు ఫిక్స్ డ్ చార్జీలు రూపంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఈ ఏడుసార్లు పెంపుతో వినియోగ దారులపై 17,093 కోట్లు భారం పడిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పదివేల మెగావాట్ల అదనపు విద్యుత్తు సామర్థ్యం పెంచి ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తాయికి ఎదిగి కరెంటు కోతలు లేకుండా అప్పట్లో ధరలు పెంచలేదని, జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ ఆదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచకపోగా కరెంటు కోతలు పెరిగి పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె నేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా,మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, రాపూరి రాకేష్ చౌదరి,సునీల్,ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు మన్సూర్, వీరంగారి రమేష్ రెడ్డి, మంగాపురం జయన్న, తెల్లగంశెట్టి హరి రాయల్, గురుమూర్తి రెడ్డి, మస్తాన్, నాయుడమ్మ, నాగరాజ రాయల్,హర్ష, తులసి రెడ్డి,రూప్ సుందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యకుమార్ ను కలిసిన నాయుడుపేట భాజపా నేతలు

విశాలాంధ్ర - నాయుడుపేట : భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ ను మంగ ళవారం నాయుడుపేటకు చెందిన బిజెపి నాయకులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సత్య కుమార్ కు శాలువాలు కప్పి పుష్పకు ఇచ్చారు అందజేసి సన్మానించారు. బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొల్ల కాయల విజయ భాస్కర్, బిజెపి నాయకులు సూరిబాబు అశోక్ లు సత్య కుమార్ ను సన్మానించారు.

నిరుపేద అభివృద్ధి కొరకే ఉపాధి పని కల్పన

- ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఉపాధి హామీ పని.. ప్రతీపల్లెలో సగటుమనిషికి పని కల్పించడమే లక్ష్యంగా పురుడు పోసుకున్న ఓ బృహత్తర పథకం.. ఈ పథకంలో నిత్యం ఎందరో మంది నిరుపేదలు ఉపాధిని పొందుతున్నారని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బహిరంగ ప్రజావేదిక కార్యక్రమం ఎంపీడీవో త్రివిక్రమరావు అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల పై ప్రజావే దిక..ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో గత సంవత్సరం ఏప్రిల్ మాసం నుండి 23వ సంవ త్సరం మార్చి 31 తేదీ లోపల జరిగిన సుమారు కోటి నాలుగు లక్షల రూపాయల పనులపై చేపట్టిన పనుల పై సామాజిక తనిఖీ బృందం ఈనెల 8వ తేదీ నుండి, 15 వ తేదీ వరకు 28గ్రామ పంచాయ తీలలో సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభలను నిర్వహించారు.పారదర్శకతపై ప్రత్యేక దృష్టితో అవినీతి ఆరోపణలకు చెక్ పెట్టేందుకు అందుబాటులోకి అంబుడ్స్‌మెన్ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు ఆరోపణలపై రాతపూర్వక ఫిర్యాదు వస్తే వెనువెంటనే విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు,ఉపాధిహామీపని అంటే ఒకప్పుడు కేవలం భూము లను చదును చేయడం, ముళ్లపొదలు తొలగించడం, గుంతలు తవ్వడం, చెట్లు ఉండటం లాంటివి మాత్ర మే కనిపించేవి. కానీ మారుతున్న పరిస్థితులను నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంధానం చేస్తూ ఎన్నో రకాల కొత్తకొత్త పనులను అందుబాటులోకి తెచ్చారు. దీంతో ఒక ఐదు ఎకరాలు ఉన్న రైతు ఇతర పనులకై ప్రాకులాడకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పలు రకాల పనులను కల్పిస్తూ రైతన్నకు ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, అంబుడ్స్‌మెన్ రాసారాయనాయుడు, ఏపిఓ భానుప్రియ, ఉపాది సిబ్బంది పాల్గొన్నారు .

పియం కిసాన్ నిధులకు ఈ- కేవైసి తప్పనిసరి

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం : ఎర్ర వారి పాలెం మండలంలో మంగళవారం జిల్లా వ్యవసా య అధికారి శ్రీ డి ప్రసాద్ రావు పీఎం కిసాన్ పెండింగ్ రైతుల ఈ కేవైసీ పర్యవేక్షించేందుకు ఎర్రవారిపాలెం మండలం సందర్శించారు. ఎర్రవారిపాలెం మరియు నేరబైలు ఆర్ బి కే ఎస్ లో పీఎం కిసాన్ పెండింగ్ రైతుల ఈ కేవైసీ పర్యవేక్షించారు భూమి కీ ఆధార్ అనుసంధానం , రైతు వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ అనుసం ధానం మరియు పియం కిసాన్ కు ఈ- కేవైసి చేసుకున్న వారికి మాత్రమే 14 వ విడత పీయం కిసాన్ నగదు జమ అవుతుందనీ, లేనిచో నగదు జమ కాదని తెలిపారు. ఈ పథకం కింద మండలం లొ ఇంకనూ 1072 మంది రైతులు ఈ- కేవైసి పూర్తి కాలేదు. ఈ- కేవైసి ప్రక్రియ పూర్తి చేసిన రైతులకి మాత్రమే పీయం కిసాన్ 14 వ విడుత నిధులు జమ చేస్తాము అని కేంద్రం స్పష్టం చేసింది. ఈ- కేవైసి పూర్తి కాని ప్రతీ రైతు మే 31వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రం లేదా కామన్ సర్వీస్ సెంటర్ లొ ఈ- కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి. కొంత మంది రైతుల భూమి వారి ఆధార్ నంబర్ తొ అనుసంధానం కాలేదు, అటువంటి రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి వారి భూమిని ఆధార్ నంబర్ తొ అనుసంధానం చేసుకొవాలి.మండలం లొ 57 మంది రైతుల బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం, ఎన్.పి.సి.ఐ అనుసంధానం జరగలేదని, ఈ ప్రక్రియ పూర్తి చెసుకొనుటకు రైతులు సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

9 ఏళ్లుగా పాలన సాగుతుంది.. ఏం సాధించారు...?

సమస్యలు, ప్రజాప్రయోజనాలు పట్టావా...? - ప్రజలు చైతన్యవంతులయ్యారు ...!!

పేరూరులో మీటర్ కనెక్షన్ కోసం లక్షల్లో దక్షణం ఇచ్చుకోవాలా...?

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : స్థానిక ఎమ్మెల్యే 9 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్నారు.ఏం సాధించారో చెప్పాలని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని అన్నారు.తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 31వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పట్టారు.మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.

సమస్యలు, ప్రజాప్రయోజనాలు పట్టావా...?: నియోజకవర్గంలో సమస్యలు, ప్రజాప్రయోజనాలు పట్టావా అని పులివర్తి నాని ప్రశ్నించారు. 10 నియోజకవర్గాల బడ్జెట్ తెచ్చినా సమస్యలు పరిష్కారం కావని అన్నారు.నియోజకవర్గాన్ని సమస్యల నిలయంగా మార్చేశారని దుయ్యబట్టారు. కనీసం ఈ 6 నెలలు చిన్న చిన్న సమస్యలపైన దృష్టి సారించాలని సూచించారు.గత టీడీపీ ప్రభుత్వ ంలో చేసిన అభివృద్ధి తప్ప... వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదని స్పష్టం చేశారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీ చీరలు, స్వీట్లుకు కాలం చెల్లిందన్నారు.

ప్రజలు చైతన్యవంతులయ్యారు ...: నియోజకవర్గం ప్రజల్లో చైతన్యం వచ్చిందని వారు అభివృద్ధి కోరుకుంటున్నారని పులివర్తి నాని అన్నారు. ఒక్క శానంబట్లలోనే కాదు... ప్రతిచోటా ప్రజలు నిలదీసే సమయం వచ్చిందని హెచ్చరించారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెరిగిన ధరలు,చేస్తున్న మోసాలు గురించి తెలుసుకున్నారని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు వస్తాయా... తిరిగి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామా... అని ప్రజలు ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రం బాగుపడాలన్నా, ప్రజల కష్టాలు తీరాలన్నా తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవాలన్నారు. వైసీపీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు.కార్పొరేషన్ల పేరుతో అన్ని వర్గాలను నిలువునా మోసగించారన్నారు.ఇలాంటి వైసీపీ పాలకులకు వచ్చే ఎన్నికల్లో ఓటుతో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

పేరూరులో మీటర్ కనెక్షన్ కోసం లక్షల్లో దక్షణం ఇచ్చుకోవాలా..?: తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీ సమస్యలకు నిలయంగా మారింది. ఒకపక్క డ్రైనేజీలు లేక దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి కరెంట్ మీటర్ కనెక్షన్ ఇవ్వడం లేదన్నారు.లక్షల్లో ముడుపులు చెల్లిస్తే ఆగమేఘాలపై కనెక్షన్స్ ఇస్తున్నారని మండిపడ్డారు. మూడంతస్తుల భవనాలకు కూడా కనెక్షన్స్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి నివాసం ఉంటూ పక్కా గృహాలు నిర్మించుకున్న వారికి హక్కు కల్పిస్తూ క్రయవిక్రయాలు చేసుకునే వీలు కల్పించాలన్నారు. ఇరుకు సందుల్లో కాలువలు, రోడ్లు వేయించాలని కోరారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నింటినీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈసారి చంద్రగిరి కోట పై పసుపు జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.